## జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి కార్యవర్తనములు

ప్రస్తుతము : శ్రీ మువ్వా రామలింగం

ఆర్.సి.నెం.22/సి3/2017 తేది : 01.04.2017

విషయము : పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్, ఏప్రిల్ 2017 – చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ మరియు స్పెషల్ అసిస్టెంట్స్ కు సూచనలు – ఉత్తర్వులు జారీ చేయుట — గురించి

సూచిక : డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్ వారి కార్యవర్తనముల సంఖ్య.69/J2/2016, తేది. 31.03.2017

****

**ఉత్తర్వులు :**

పై సూచిక నందలి డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు తేది 03.04.2017 నుండి 16.04.2017 వరకు **St. Joseph's Eng. Med High School, Nellore** నందు జరుగు పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్, ఏప్రిల్ 2017 కు హాజరగు చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ మరియు స్పెషల్ అసిస్టెంట్స్‌కు క్రింది సూచనలు జారీచేయడమైనది.

1) 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ మరియు స్పెషల్ అసిస్టెంట్స్ ప్రతీ రోజు ఉదయం 09.00 గంటలకు స్పాట్‌కు హాజరు కావాలి. సాయంత్రం 06.00 గంటల వరకు క్యాంప్ లోపలనే ఉండవలెను.
2) భోజన సమయంలో గేటు తీయబడదు మరియు బయటకు అనుమతించబడదు.
3) సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితులలోనూ తీసుకొని రాకూడదు. ఒక వేళ తెచ్చినట్లయిన యాక్ట్ 25/97 ప్రకారం చర్యలకు బాధ్యులగుదురు.
4) ప్రతీ ఒక్కరు క్యాంపులో **Identity Card** ధరించవలెను. **Identity Card** లేకుండా క్యాంప్ లోనికి అనుమతించబడదు.
5) క్యాంప్ సమయంలో ఒక గ్రూప్ నుండి వేరొక గ్రూప్‌నకు గానీ, ఒక సబ్జెక్ట్ నుండి వేరొక సబ్జెక్ట్‌నకు గానీ తిరగరాదు. వారిపై తగు చర్య గైకొనబడును.
6) స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్ సమయంలో క్యాంటీన్ దగ్గర గానీ, స్ట్రాంగ్ రూమ్ దగ్గర గానీ, "ఎ.సి.ఓ." వద్ద గానీ గుమికూడరాదు.
7) పేపర్లు దిద్దునపుడు ప్రిన్సిపిల్స్ ఆఫ్ వాల్యుయేషన్ ప్రకారం మార్కులు వేయవలెను. ఎక్కువ గానీ తక్కువ గానీ వేసినచో సంబంధిత అసిస్టెంట్ ఎగ్జామినర్ పై క్రమ శిక్షణా చర్యలు గైకొనబడును.
8) 70/80 మరియు 35/40 గానీ అంతకు పైబడి గానీ మార్కులు వచ్చినచో, ఆ పేపరును సంబంధిత చీఫ్ ఎగ్జామినర్ తప్పక పరిశీలించి సంతకం చేయవలెను.
9) ఓ.యం.ఆర్. పై మార్కులు పోస్టింగ్ చేయునపుడు ఎట్టిపరిస్థితులలోనూ కొట్టివేతలు, దిద్దుబాట్లు, వైట్ ఫ్లూయెడ్‌తో మార్పు చేయుట జరగరాదు.
10) చీఫ్ ఎగ్జామినర్స్ పేపర్లు తీసుకొనునపుడు లెక్క ప్రకారం అవి సరిగా ఉన్నవో లేవో సరిచూసుకొని "ఎ.సి.ఓ." గారికి తెలియచేయవలెను. అసిస్టెంట్ ఎగ్జామినర్స్ పేపర్లు తీసుకొనునపుడు లెక్క ప్రకారం వాటి అకౌంట్ సరిచూసుకొని చీఫ్ ఎగ్జామినర్స్‌కి తెలియచేయవలెను.
11) పేపర్లు ఇచ్చునపుడు సంబంధిత బండిల్ ఆబ్సెంటీస్‌తో సరిచూసుకొనవలెను.
12) ఏమైనా తేడా వచ్చినచో వెంటనే సంబంధిత "ఎ.సి.ఓ." కు తెలియచేయవలెను.
13) "ఎ.సి.ఓ." ఏ గ్రూపునుండీ ముందుగా పేపర్లు తీసుకొనరాదు.
14) బంధువులను గానీ, స్నేహితులను గానీ, తెలిసిన వారిని గానీ స్పాట్ క్యాంప్ దగ్గర కలుసుకొనుటకు అవకాశం ఇవ్వరాదు, ఆహ్వానించరాదు.

కావున పైన తెలిపిన విషయములను చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ మరియు స్పెషల్ అసిస్టెంట్స్ గమనించుకొని స్పాట్ వాల్యుయేషన్ యొక్క విధులను సక్రమంగా నిర్వర్తించవలెను.

మువ్వా రామలింగం

జిల్లా విద్యాశాఖాధికారి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

01/4/17

నకలు
అన్ని సబ్జెక్టులకు సంబంధించిన చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్ మరియు స్పెషల్ అసిస్టెంట్స్ లకు